తనకోరిక నెరవేరు తుందని.

డ్రామా పూర్తిఅయ్యింది. నేను యిదంతా కనిపెట్టి అతని వెంటనే వెళ్లేను. నాగామణిగారు ఆ వేషముతోనే (Female dress) పంతులును కలుసుకొన్నాడు. పంతులువృద్దేశానికి నాగామణిఅంగీకరించేడు. ముందు మంచిమాటలతో పంతులు జేబులోని మణీపర్సు (Money purse) లాగేశాడు. అందు ఒక యేభై రూపాయలు వుంటాయి. అన్నీనోట్లే! పంతులు ఒకముద్దుపెట్టుకోన బోయేసరికి బుగ్గమీద పటాలున ఒక చెంపకాయ తగిలింది. బుర్రెమెత్తేసరికి అవతల బుగ్గమీద మరియొకటి పడింది ఘట్టిగా. పంతులుకు కోపంవచ్చి యిద్దరును కలియబడ్డారు. యింతలో నాగామణి గారి పై వస్త్రములును. బుర్రిలోని విగ్గు జారిపోయినవి. నాగామణిగారు తన నిజస్వరూపంలో పంతులుకు సాక్షాత్కరించేరు. పంతులు నిలువునీరయిపోయేడు. డబ్బునష్టము కలిగింది. శరీరమంతా పులిసిపోయింది. తానుచేసిన తప్పునకు నాగామణిగారిని క్షమార్పణకోరుకొని యింటికి తిన్నగా పోయేడు.

అప్పటినుండి పంతులుకు డ్యాన్సంటే యీవిషయము జ్ఞాపకానికి వస్తుంది. నాగామణి, పంతులుకు బుద్ధిచెప్పినందుకు తనలో చాలాసంతోషించేడు.

---

## "నెరజాణనేరం"

ద్విభాష్యం వెంకటరమణయ్య. దుర్గాడ,

'కలకత్తా వెడతానన్నాడు' గణేశం.

'వేసంగిసెలవుల ప్రోగ్రాం గాబోలు' అంది సీత.

'ఔను. కాశీగాతిరగడానికి ఇంతకంటె అవకాశం మరి ఉండదు. విశాఖపట్నం, విజయనగరం వగైరాచోట్ల కొన్ని పనులున్నాయి. అన్నీ చూచుకోవచ్చు.'

'ఐతే ప్రయాణం ఎప్పుడు?'

'రేపే వెడుతున్నాను.'

'పనిలోపని చెన్నపట్నంకూడా వెడతారా?'

'కొంచెమైనా పనిలేకుండా ఎందుకువెళ్ళడం.'

'అక్కడకి మహాపనున్నట్టు కలకత్తాలో'

'లేకేమి స్వంతవ్యాపారాలు కాకపోయినా యితరులకోసం'

'స్వార్థత్యాగమా? స్వార్థలాభమా?'

'రెండూను'

'ఖర్చు లెవరివి'

'వాళ్ళవే'

'నిజంచెపితే వెళ్లొద్దంటానా?'

'తమరొద్దంటే మానెయ్యాలిగాబోలు'

'ఎలాగామానరు. వెళ్లేవారు వెడతారు'

'సీతా! నిజమే. ఖర్చులు వాళ్ళవే. ఐనా నా స్వంతఖర్చులు పాతికో ముప్ఫయ్యో అవుతాయి కాదా?'

'నాఖర్చులనిమిత్తమో?'

'బహుమాన వస్తువులకా?'

'ఔను.'

'అవి నాస్వంతఖర్చుల్లోనే చేరుతాయి.'

'మళ్లీ ఎన్నాళ్ళలో వస్తారు?'

'బయలుదేరిన తేదీనాటికి ఇరవై రోజులుపైన నెలలోపు'

'ఐతే ఒక్క కోరిక'

'కోరుకోవచ్చు'

'మీరు వెళ్లాక నేనొక్కసారి రాజమండ్రి వెళ్లి జూన్ ఒకటో తేదీ కేవసాను మీకంటె ముందు'

'ఇంతేకదా! నేనే తీసికొనివెడదామనుకున్నానుగాని కుదిరిందిగాదు. పెద్దపెట్టెలో ఐదు రూపాయలున్నాయి తీసుకో'

'సరే! రేపే ఇద్దరి ప్రయాణాలూను' అని నిశ్చయించుకున్నారు. పెట్టెలు సర్దుకున్నారు. వియోగానికి కడపటి రేయిగనుక కబుర్లలో కాలక్షేపం చాలవరకు జరిగింది గత శేషం గాఢనిద్రలో గడిపారు.

౨

ఉత్తరాలవల్ల గణేశం క్షేమాలు తెలుస్తున్నాయి కాని ఆఖరున ఒక వారంపైగా గడిచిపోయింది. ఉత్తరంలేదు. ఏంచెప్మా! అనుకుంది సీత. ఇంతలో జూన్ ఒకటవ తేదీ రావడంచేత వెంటనే రాజమండ్రినుంచి పిఠాపురం వచ్చేసింది సీత.

సీత వచ్చినసంగతి విని చూడ్డానికి వచ్చారు రెండురోజులతరువాత ఇరుగు పొరుగు వాళ్లంతాను. పుట్టింటి విశేషాలుచెపుతూ కాలక్షేపం చెయ్యడంలో 'మీఆయన వచ్చారటగాదా?' అంది స్నేహితురాలు రమణ.

'ఎవరన్నారు'

'మాఆయన చెప్పారు. ఇద్దరూ కాకినాడలో కలుసుకున్నారట. సామర్లకోటదాకా కలిసే వచ్చారట.

'ఏమిటమ్మా! చిత్రం కలకత్తా వెళ్లినవారు కాకినాడలో ఎలాకనబడతారమ్మా!'

'ఏమోనమ్మా నాకేం తెలుసు. ఆయనదగ్గర నెరజాణ కూడాఉందట. మాఆయన చూశారట బాగాఉందిట కూడాను.

'ఇంటికి రాలేదేమో'

'సామర్లకోటలో దిగారుట'

'నెరజాణని కూడాతీసికొని వెళ్లరా'

'ఆ!'

'మీఆయనమాటలు నమ్మతగ్గవికావు'

'ఏమి'

'కాకినాడనుంచి పిఠాపురంవచ్చేవాళ్లు సామర్లకోట ఎందుకురావడం!

'అబ్బా! ఏం గొప్పకారణమమ్మా. పొద్దున్న కాకినాడ వెళ్లారు. అక్కడనుండి సామర్లకోటమీదుగా పెద్దాపురంవెళ్లి ఇంటికివచ్చారు. ఈ మాట నమ్మకమేనా?

'ఇన్నీతిరిగి మీఆయన ఇంటికివచ్చారు రాత్రికి. ఈవేళ ఇంతవరకూ రాలేదేమికారణమో'

'నెరజాణ కూడావుందిగదా! వస్తారు. తొందరేమో!'

'చాల్లేవో! రమణా. ఆయన అలాంటివారు కారు.'

'పోనీ! మాకెందుకమ్మా! మేము వెడతాము.' అంటూ అంతా ఎవరిండ్లకువాళ్లు వెళ్లారు. ఈకబురు విన్నదగ్గర్నుంచీ మనస్సు బాగాలేకపోవడంచేత వెళ్లేవారిని సరిగా సాగనంపలేదు. ఒకళ్లమొగాలొకళ్లుచూచుకుని నవ్వుకుంటూపోయారు. నవ్వేవాళ్లకి నవ్వసందు చెప్పేవాళ్లకి చెప్పసందూను.

౩

అబ్బా! మగవాళ్లను నమ్మకూడదు. కలకత్తా అనిచెప్పి నెల్లూరువెళ్లి నెరజాణను తీసుకు

వచ్చారా? ఇంతేవారని ఎప్పుడూ అనుకోలేదు. నెరజాణను తిన్నగాతీసుకురాలేక సామర్లకోట లో ఎక్కడో ఉంచారుగాబోలు. రాగానే అడుగు తాను. మాట్లాడ్డం మానేస్తే బాగుంటుందేమో. అని ఆలోచిస్తూండగానే పీఠితలుపుతట్టిన చప్పుడు. సీతవెళ్లి తలుపుతీసి పలకరించకుండా వెనక్కి వెళ్లిపోయింది. కారణం గ్రహించలేక పోయాడు గణేశం. వెనకాలేవెళ్లి పలకరించాడు. సంతృప్తికరమైన జవాబు రాలేదు సీతదగ్గరనుంచి.

'ఏంసీతా! అల్లాఉన్నావేమి'

'ఎలాఉన్నాను. మీకళ్లకలా కనబడు తున్నానుగాబోలు ఒకళ్లముందు'

'అంటే'

'నెరజాణముందు నేనెలాఉంటానుమరి'

'నెరజాణ తెచ్చానని ఎవరుచెప్పారు'

'చూసినవాళ్లేవరేనా చెపుతారు. చెప్పడం తప్పా?'

'చెప్పడం తప్పలేదు. తేవడంతప్పలేదు. అన్నాడు గణేశం. నెరజాణ తెచ్చిననేరం తనదే అనుకున్నాడు. నెరజాణను చూపించి కోపోపశాంతి చెయ్యాలనుకున్నాడు! అంచేత "సీతా చూస్తావా! నెరజాణని'

'మీరేచూడండి నేచూడనక్కరలేదు.'

'మీఅన్నయ్య తీసికొస్తున్నాడు! రా?

'మాఅన్నయ్యా! ఏడీ! ఎక్కడకనపడ్డాడు?'

'సామర్లకోటలో కనబడితే తీసికొచ్చాను'

అంటూండగానే నెరజాణసహితంగా రామారావు వచ్చాడు. బండివాడు సామాన్లింట్లో పెడుతున్నాడు. రామారావు చేతులోనున్న 'నెరజాణ' తీసుకుని గణేశం సీతకిచ్చాడు. సీత సిగ్గుపడిపోయింది నెరజాణ అనేది పత్రిక అని గ్రహించలేకపోయినందుకు. వెనకటోసారి పూలదండ ఎవరో సీతకివ్వడం అందుపై గణేశం అలగడం; పూలదండ అనేది పత్రిక అని తెలుసుకుని పశ్చాత్తాపపడ్డం; నేడు గణేశం నెరజాణ నేరంచెయ్యడం, సీత సిగ్గుపడ్డం రామారావుకు చెప్పారు. ఉభయులూను. పూలదండ మోసానికి, నెరజాణ నేరానికి సరిపోయింది. అనుకునేవారు ఎప్పుడేనా వాళ్లు.

---

# విడె, విడె, విడె, విడె,

శ్రీ నిర్మల

ప్రసిద్ధికెక్కిన పల్లెటూళ్లలో ఒకటిచాగల్లాడు. ఆఊళ్ళో ఒకధనిక కుటుంబం ఉంది. ఆకుటుంబానికి వ్యవసాయమే ముఖ్యవృత్తి. ఆయింటి యజమాని కొక్కడే కొడుకు అతని పేరు వీరయ్య. చాలాగారాబం అందుమూలాన ఆయింట్లో అతనిదే యిష్టం. వీరయ్యకు కాళ్లుఎక్కడా వంగటం అంటూలేదు. ఎంచేతంటే నికాల్సయిన కారణం ఒకటే; చిన్నప్పటినుంచి తల్లితండ్రుల గారాబం అవటంచేతను, నివసించే పల్లెటూరు మోటుదనంచేత, అతడెక్కడనుంచున్నా, కూచున్నా, పడుకున్నా ఇటుకాలూ, అటోకాలూ చాచి తప్పకాళ్లు వంచి పైపనులు